RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 26 పేజీలు: 08 గురువారం 10 జులై 2025

## జగన్ పర్యటన ఉద్రిక్తత..

### పోలీసులపై వైఎస్ జగన్ సీరియస్



ప్రజా గొంతుక డెస్క్ బెంగళూరు నుంచి అరగొండ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు జగన్ చేరుకున్నారు. అక్కడ 30 మందికి అనుమతి ఉండగా వందలాది మంది దూసుకురావడంతో తోపులాట జరిగింది. రోడ్ షో, ర్యాలీకి అనుమతి లేనప్పటికీ.. హెలిప్యాడ్ నుంచి మార్కెట్ యార్డు వరకు పెద్ద సంఖ్యలో వాహనాలతో రోడ్ షో నిర్వహించారు. ఆంక్షలు ఉల్లంఘించి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు స్వల్ప లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో కాన్వాయ్ నుంచి వైకాపా నేత విజయానంద రెడ్డి జారిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగన్ పర్యటనను అడ్డుకోవడానికి రాజకీయ కుట్రగా అభియోగిస్తూ, ఈ ఆంక్షలను "దాష్టీక పాలన"గా అభివర్ణించారు. పోలీసులు ఇంధన స్టేషన్లలో వైసీపీ వాహనాలకు ఇంధనం అందించకుండా ఆదేశించడం, ఫ్లెక్సీలను బలవంతంగా తొలగించడం వంటి చర్యలను వైసీపీ నాయకులు ఖండించారు

## పబ్‌లు, క్లబ్‌లు కాదు.

## అసెంబ్లీకి రండి:

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్ అసెంబ్లీకి రాలేకుంటే ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో చర్చిద్దాం అని సీఎం రేవంత్ అన్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామని చెప్పారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు మా మంత్రులను పంపిస్తా అని రేవంత్ అన్నారు. కేసీఆర్ రమ్మంటే చర్చలకు నేను కూడా వస్తాను అని రేవంత్ పేర్కొన్నారు. ఎప్పుడు చర్చ పెట్టుకుందామో తేదీ నిర్ణయించండి అని రేవంత్ అన్నారు. పబ్ లు, క్లబ్బుల్లో మాత్రం చర్చలు వద్దు అని వ్యాఖ్యానించారు. పబ్ లు, క్లబ్బుల కల్చర్ కు నేను పూర్తిగా వ్యతిరేకం అన్నారు సీఎం రేవంత్. దయచేసి నన్ను క్లబ్బులు, పబ్ లకు పిలవొద్దని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్ రెడ్డి.చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ నేతలు చేసిన సవాళ్లపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చర్చకు సిద్ధమే అని స్పష్టం చేశారు. అయితే, అసెంబ్లీకి పోదాం.. లేదంటే ఎర్రవెల్లిలో చర్చిద్దాం అని చెప్పారు. అంతేకాదు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామన్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు రావడానికి నేను కూడా సిద్ధమే అని రేవంత్ చెప్పారు. క్లబ్బుల్లో, పబ్బుల్లో కాకుండా చట్టసభల్లో చర్చ చేద్దామని పిలుపునిచ్చారు.





## మంత్రులకు సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

ప్రజా గొంతుక డెస్క్ పనితీరు సరిగా లేని మంత్రులకు సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.అన్ని విషయాల్లో మంత్రులు సకాలంలో స్పందించాలని ఆదేశించారు. సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్త వాళ్లు వస్తారంటూ మంత్రులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గతంలో రాజకీయాలు సబ్జెక్ట్ ఆధారంగా నడిచేవి అని అన్నారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. అంతా విపక్షాల దుష్ప్రచారమే అని చెప్పారు. తప్పుడు ప్రచారాలను మంత్రులు సకాలంలో తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని అన్నారు. విపక్షాల ప్రచారాన్ని ఎప్పటికప్పుడే తిప్పికొట్టాలని అన్నారు.






## సూపర్ ఫాస్ట్ గా 'శబరి'

ప్రజా గొంతుక డెస్క్ రైల్వేఅధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్ – తిరువనంతపురం – సికింద్రా బాద్ మధ్య నడిచే శబరి ఎక్స్ ప్రెస్ పైన కీలక ప్రకటన చేసారు.అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్య లో వినియోగించుకునే ఈ రైలుకు.. నిత్యం డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడ ఈ రైలు నిర్వహణ తో పాటుగా ప్రయాణ వేళలు మార్పు చేసారు. అదే విధంగా ప్రయాణీకుల డిమాండ్ ఉన్న ఎనిమిది ప్రధాన రైళ్ల పైన రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది

## జూబ్లీహిల్స్ వైపు.. దేశం చూపు



ప్రజా గొంతుక డెస్క్ రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ సమాజంతో పాటు దేశం మొత్తం జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నదన్నారు. గత ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనార్టీలు సంతోషంగా ఉన్నారని, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, మైనార్టీ విద్యాసంస్థలు, అందరికీ ఇంగ్లిష్ మీడియం విద్య అందించారన్నారు.



## గ్రూప్ రాజకీయాలు సాధారణం:

ప్రజా గొంతుక డెస్క్ గత 10 ఏండ్లు మంత్రులతో ప్రజలు మాట్లాడే అవకాశం లేదని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు.జిల్లాకు రాజు ఎమ్మెల్యేనే ఉంటారు.. రాజుకు మంత్రుల సహాయం అవసరమైతే పని చేస్తాం' అని స్పష్టం చేశారు. ప్రతి పార్టీలో గొడవలు గ్రూప్ రాజకీయాలు సాధారణంగా ఉంటాయి.. ఏ పార్టీలో గొడవలు లేవో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లో కేటీఆర్ కవితకు మధ్య గొడవలు ఉన్నాయి కదా అన్నారు.పార్టీ కోసం కష్ట పడ్డవారికి ఇంచార్జి మీనాక్షి సముచిత న్యాయం చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. పార్టీలో పాత కొత్త కలుపుకొని పని చేయాలన్నారు.

## భారీగా పెరగనున్న భూముల రేట్లు..?

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో భూముల ధరలు పెరగనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. బహిరంగ మార్కెట్ కు..రిజిస్ట్రేషన్ శాఖ విలువలకు భారీగా తేడా ఉన్న నేపథ్యంలో భూముల మార్కెట్ విలువను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలోని భూముల విలువను తెలంగాణ ప్రభుత్వం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూములు, ఆస్తుల విలువను హేతుబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల మార్కెట్ విలువను పెంచడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జాతీయ రైఫిల్ అండ్ పిస్టల్ షూటింగ్ పోటీలకు

## ఎంపికైన వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్

ప్రజా గొంతుక హైదరాబాద్



వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ జనవరి నెలలో గచ్చిబౌలి లోని తెలంగాణ షూటింగ్ రేంజ్ లో చేరి స్టేట్ హెడ్ కొచ్ వారణాసి సందీప్ కుమార్ దగ్గర రైఫిల్ అండ్ పిస్టల్ షూటింగ్ నేర్చుకున్నారు. జూన్ 21 ను%శీ%డి జూన్ 30 వరకు గచ్చిబౌలి షూటింగ్ రేంజ్ లో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర రైఫిల్ అండ్ పిస్టల్ పోటీలలో సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో 10 %a% 50 మీటర్ల (.22 బుల్లెట్) 50 మీటర్ల ప్రోన్ (.22 బుల్లెట్) ఈవెంట్‌లో పాల్గొని రాష్ట్ర అర్హత స్కోరులను సాదించి సౌత్ జోన్, ఓపెన్ నేషనల్ మరియు ప్రీ-నేషనల్ కాంపిటీషన్స్ కి అర్హత సాధించాడు.135 ఓపెన్ ఇండియా కాంపిటీషన్ రైఫిల్ అండ్ పిస్టల్ ఈవెంట్‌లు త్రిశూల్ షూటింగ్ రేంజ్,డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ లో ఈ నెల జులై 1 వ తారీకు నుండి 10 వరకు జరిగిన పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున జూలై 8 న సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో లో కిషోర్ 50 మీటర్ల పిస్టల్ (.22 బుల్లెట్) ఈవెంట్ పోటీలో పాల్గొని 40 నిమిషాల్లో 30 బుల్లెట్లు కాల్పగా ఒక బుల్లెట్‌కి 10 మార్కుల చొప్పున 300 గాను జాతీయ ఎన్నికల స్కోర్ 248 ని సాది%శీ%చి డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరగబోయే నేషనల్ కాంపిటేషన్ కి తెలంగాణ తరుపున సెలెక్ట్ అవడం జరిగింది.భారతదేశం నలుమూలల నుండి 50 మీటర్ల పిస్టల్ షూటింగ్‌లో మొత్తం 300 మంది పాల్గొనగా వారిలో 20 మంది మాత్రమే జాతీయ స్థాయికి అర్హత సాధించారు.తెలంగాణ రాష్ట్రం నుండి ముగురు ఎంపికయ్యారు, వారిలో కిషోర్ కూడా ఒకరు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

అచ్చంపేటలో దేశవ్యాప్త సమ్మె ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో మంగళవారం అచ్చంపేటలో కార్మిక సంఘాలు భారీగా సార్వత్రిక సమ్మె నిర్వహించాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈ సమ్మెను నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ, “నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు కార్మిక హక్కులను హరించేవిగా ఉన్నాయి. ఇవి వెంటనే రద్దు చేయాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం,” అని చెప్పారు.దేశవ్యాప్తంగా 26 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో భాగస్వాములై శ్రమజీవుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్మిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే, పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, విద్యుత్ శాఖ కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు, బస్టాండ్ స్వీపర్లు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉస్మాన్, వెంకటేష్, శ్రీరామ్ నాయక్, మౌలానా, రాములు, జగదీష్, జాంగీర్ అషూ, రాములమ్మ, మణమ్మ, పార్వతమ్మ, గోరమ్మ, అచ్చమ్మ, సాయిలమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# “జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల” అభివృద్ధికి పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆపన్న హస్తం

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై::09:

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లోని “జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల” (2004-2005) బ్యాచ్ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, వారి పాఠశాల అభివృద్ధి కోసం (36,100) “ముప్పై ఆరు వేల ఒక వంద” రూపాయల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ శర్మకు మంగళవారం రోజు అందించారు.పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం వారు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా 20 సంవత్సరాల తరువాత కలుసుకున్నటువంటి మిత్రులు బావోద్వేగ భరిత వాతావరణంలో వారి యొక్క పూర్వ పాతనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఉత్సాహం తో గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జైన రజినీకాంత్, పిడిశెట్టి గౌరీష, దామెర ప్రేమ్, కుమార్, జుబేర్, అంజర్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# దామర భీమనపల్లి ఎంపీటీసీ స్థానాన్ని సపరేట్ చేయాలి.

టీడీపీ మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం దామర భీమనపల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీ సపరేట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ (ఎంపీటీసీ) డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసిన సందర్భంగా 2400పై చిలుకు ఓట్లు వున్నా దామెర భీమనపల్లి గ్రామ పంచాయతీ ని ఏ గ్రామ పంచాయతీ తో సంబంధం లేకుండా ఎంపీటీసీ ఒకటి చెయ్యాలి.. గతంలో దామెరభీమనపల్లి, కమ్మగూడ, రెండు తండాలు కలిపి గ్రామపంచాయతీ గా వుండే కాని ఇప్పుడు కమ్మగూడ, రెండు తండాలు కలిపి గ్రామ పంచాయతీ ఏర్పాటు జరిగింది .కాబ్బటి మండల అదికారులు విచారణ చేసి దామెర భీమనపల్లి సపరేట్ ఎంపీటీసీ పరిధిని చేయాలనీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంగ్రామ ప్రజలు మోహిన్ పాషా, అంబళ్ల రవిగౌడ్,కర్నాటి వీరేష్ గౌడ్, గొడ్డటి మల్లేష్ యాదవ్, కొప్పు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.ఎండు



# కృష్ణమ్మ పరవళ్ళు సాగర్ కు జలకళ....

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:09

కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో గేట్లు ఎత్తి నాగార్జునసాగర్ వైపు నీటిని విడుదల చేశారు. దాంతో శ్రీశైలం దిగువన కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. నాగార్జునసాగర్ జలాశ నీటిమట్టం భారీగా పెరుగుతుంది. నాగార్జునసాగర్ కు ఇన్ ఫ్లో 1,05,764 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.కాగా అవుట్ ఫ్లో 9334 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ జలాశ నీటిమట్టం మొత్తం 590 అడుగులకు గాను ప్రస్తుతం 535.50 అడుగులకు చేరింది.జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలకు ప్రస్తుతం 177 టీఎంసీలకు చేరింది. నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగం ఆనందంలో ఉన్నారు.

# కార్మిక చట్టాలను పరిరక్షించాలి..... సీపీఎం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 09



దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానికి కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా అప్పజెప్పి, కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా, దశాబ్దాల నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి నిరసనగా ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలో కార్మికుల తో కలిసి సమ్మె జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టుగా తీసుకొచ్చి వాటిని అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక సంఘాలు సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా, కార్మికుల సమస్యలు పరిష్కారానికి స్థానిక యజమానులతో చర్చలకు అవకాశం లేకుండా, ఉద్యోగ భద్రత,ఉపాధిని కూడా కోల్పోవాల్సి వస్తుందని వారు అన్నారు. దీని ద్వారా కార్మిక శాఖ కూడా బలహీనపడా అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు అప్పజెప్పిందని, కార్పొరేట్ శక్తుల అభిష్టం మేరకే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నడుస్తుందని వారన్నారు. దేశం లోని రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా, మార్కెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర లు చేసిందని, గతంలో నాలుగు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం చేస్తే ఢిల్లీ ని రైతులు దిగ్బందనం చేసి విజయం సాధించారని వారన్నారు. మరొకసారి దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తుందని రైతులు వాళ్ళ చుట్టాలను వ్యతిరేకించాలని అనుకోరారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బడ్జెట్లో నిధులు తగ్గించి, పనికి, కూలీలకు కనీస వేతనం లేని కారణంగా వారిని దూరం చేసి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని వారన్నారు. దేశంలోని పరిస్థితులన్నింటినీ బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక,ప్రజా, రైతు ప్రత్యేక విధానాలన్నింటినీ పరిశీలించి, సమీక్షించి అనేక కార్మిక సంఘాలు ఈ రోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని వారన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక రైస్ మిల్లులు,బ్యాంకులు బంధు నిర్వహించి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల అందరితో కలిసి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ,నాయకులు , కుంచెం శేఖర్,తాపీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కోదండ చరణ్ రాజ్, మండల అధ్యక్షులు వింజమూరు శివ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల కేశవులు, విష్ణు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బారెడ్డి అనుషా నన్నెబోయిన మమత, ధనమ్మ, పోలే నయోమి, చింత రెడ్డి సైదమ్మ , డ్రైవర్స్ యూనియన్ నాయకులు గుత్తు శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, వాసు, యాదయ్య, గ్రామపంచాయతీ కార్మికులు చిత్రం శ్రీను,వెంకటమ్మ, రామలింగయ్య, వివో ఏలు కట్నం లలిత, చిలుముల జయమ్మ , సాంబమ్మ రాములు, మైసయ్యలి తదితరులు పాల్గొన్నారు




# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..

చిన్నారి మెదడు శస్త్ర చికిత్స కోసం ఓ తండ్రి ఆవేదన.
ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో నివాసముండే సంఘీ సందీప్ కూతురు 7 సంవత్సరాల శ్రద్ధ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కావడంతో హైదర్ నగర్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు ఆపరేషన్ కి 10 లక్షల వరకు ఖర్చవుతుంది అని హాస్పిటల్ వర్గాలు తెలియజేయగా తండ్రి సందీప్ తనకంత స్తోమత లేదు అని చిన్నారి ఆపరేషన్ కోసం దాతలు ఎవరైనా ముందుకు వస్తారని చిన్నారి తండ్రి సందీప్ చిన్నారి ప్రాణాలని కాపాడమని వేడుకుంటున్నాడు.తండ్రి సంఘీ సందీప్ గూగుల్ పే(లేదా)ఫోన్ పే ఫోన్ నెంబర్...o91 96764 99860




## ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

# అమ్రాబాద్‌లోఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్రాబాద్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ మైదానంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏబీవీపీ అమ్రాబాద్ బాగ్ ప్రముఖ నోముల అక్షిత్ గౌడ్ మాట్లాడుతూ, "దేశభక్తి, జాతీయ శక్తి, జ్ఞానం, శీలం, ఏకత వంటి విలువలతో స్వామి వివేకానంద ఆశయాలను అనుసరించి విద్యార్థుల క్యారెక్టర్ డెవలప్మెంట్ ద్వారా దేశ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ఏబీవీపీ వంటి జాతీయవాద విద్యార్థి సంస్థ దేశవ్యాప్తంగా సామాజిక మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తోంది," అని పేర్కొన్నారు. అతను మాట్లాడుతూ, "నేటి విద్యార్థి రేపటి పౌరుడు. విద్యార్థులు దేశసేవకు అంకితమై, సామాజిక లక్ష్యాల సాధనలో నిమగ్నమవ్వాలి. ఏబీవీపీ దేశ భవిష్యత్తును నిర్మించే మహా కార్యంలో కీలక పాత్ర పోషిస్తోంది," అని యువతను చైతన్య పరిచేలా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గంగిశెట్టి నాగరాజు, గోలి లింగం, బొడ్డుపల్లి శ్రీనివాస్, నోముల పరమేష్ గౌడ్, జబ్బు కృష్ణ యాదవ్, నోముల రమేష్ గౌడ్, రాము యాదవ్, రాసమోల సాయి, నోముల శంకర్ గౌడ్, ఎలిజాల శరత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి ఏఐటీయూసీ

# రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

భవన నిర్మాణ కార్మికులకు హక్కులు కల్పించాలి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు శంషాబాద్, జూలై 10 (ప్రజా గొంతుక):

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మునుపటి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.బుధవారం నాడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల్లో భాగంగా శంషాబాద్ పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయి. కార్మికులు నష్టపోతున్నారు. నిత్యవసర ధరలు పెరుగుతుంటే జీతాలు పడిపోతున్నాయి. ఈ పరిస్థితులు కార్మిక వర్గాన్ని అగాధంలోకి నెట్టుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల శ్రమ ఫలితంగా నగరాలు, గడులు నిండుతున్నాయి. కానీ వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం నైతికంగా వైఫల్యం చెందుతోంది. కనీస వసతులే లేని పరిస్థితిలో వారు పనిచేస్తున్నారు. కార్మికుల సంక్షేమం దిశగా నిర్ణయాలు తీసుకోవాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, సత్యనారాయణ, కాజా పాండు, షఫీ, భవన నిర్మాణ కార్మికులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శ్రమ దోపిడీకి తిరుగుబాటు

సిపిఎం. జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి, యాదగిరి.

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ)::09:

బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రోజు సిఐటియు మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికులతో సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతు, బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కార్మిక హక్కులను కాపాడే చట్టాలను అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి సాధించుకున్నటువంటి చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు పెట్టుబడి దార్ల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రద్దు చేసేంతవరకు కార్మికులను ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఎండీ షఫీ హమ్మద్, నాయకులు జక్కుల ఎల్లయ్య, పిట్టల నరేష్, కొండూరు ఎల్లస్వామి, నారదాసు కనకయ్య, ఆలేటి రాజయ్య, వేల్పుల విజయ్, గూడ రాజయ్య, విష్ణు, కిషన్,మురళి, శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# (ఆర్ ఎం పీ)( పి ఎం పీ) ల మీద చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా బుధవారం రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ ఆద్వర్యం లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మెన్ ఎగ్గెన శ్రీనివాస్ కు ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్స్ మెడికల్ షాప్ లు నిబంధనలకువిరుద్ధంగా నిర్వహిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్లుగా చెప్పుకుంటున్న వీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఇంజక్షన్స్ మెడిసిన్ రాసి ఇచ్చే అర్హత లేదు అని వీరిపై హెల్త్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్ చైర్మన్కు ఈ సందర్భంగా వినపత్రం ద్వారా కోరినారు ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి ఫౌల్ వనం సత్యనారాయణ మామిడి గోపి సీపీఐ నాయకులు గుమాస మల్లేష్ సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గోన్నారు

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న

# మధిర డిపో ఆర్టీసీ కార్మికులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా మధిర డిపో ఆర్టీసీ కార్మికులు తమ విధులను బహిష్కరించి సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు ప్రయోజనమయ్యే చట్టాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిమ్మినేని రామారావు మధిర డిపో జేఏసీ నాయకులు అరుణకుమారి పద్మావతి రామచంద్రా రావు గోపాల కృష్ణ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు నాగుల్ మీరా కాలేశా లెలిన్ శ్రీనివాసరావు కొండయ్య హనుమంతరావు ప్రసాద్ సత్యనారాయణ హరికృష్ణ దేవదానం నాగరాజుకృష్ణ వెంకన్న నాగమల్లేశ్వరి సరస్వతి రాధిక రాణి శివమ్మ సుజాత నసీమా అనిత తదితరులు పాల్గొన్నారు.

# 13న లక్షటిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహా తో ప్రారంభోత్సవం

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా బుధవారం లక్షెట్టిపేట్ లో శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13వ తారీకు న ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ్మా , ఐటీ శాఖ మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేస్తారు అనంతరం.దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలోని శివారంలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొంతన్ పల్లిలోనీటి సమస్యలను తీర్చిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 09'

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో గంగపుత్ర కాలనీ సభ్యులు నేటి సమస్య ఉందని చెప్పాడంతో ప్రజా ఆపద్బాంధవుడు మన ప్రియతమ నాయకుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు అక్షరాల తన సొంత డబ్బులు 40,000 వేల రూపాయలతో సింగిల్ ఫేస్ మోటర్,పైప్, కేబుల్ గంగపుత్ర కాలనీ వాళ్లకు ఇప్పి ఇవ్వడం జరిగింది ఈరోజు ఆ మోటర్ అన్నగారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, పెంటం ముత్యాలు, పెద్దిపల్లి రాములు, పెంటం సత్తి, జోగులు గౌడ్ పెద్దిపల్లి అంజయ్య, రాయల్లీ సత్యనారాయణ, నాగేష్, గ్రామ పెద్దలు, సీవీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై సంఘటితంగా గళం విప్పిన కార్మికలోకం

ప్రజా గొంతుక బాలానగర్




-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిఫిసిసి లేబర్ సెల్ మరియు ఐ ఎన్ టీ యు సి మందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని మాట్లాడుతూ.... బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారని అని దాంట్లో భాగంగానే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుంది. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని చెపుతుంటే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం చెసారు. ఇది కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గ మంటున్నాయి ధరలకు తగ్గట్లు గా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు.స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షం లో బీజేపీ ప్రభుత్వం ప్రజలు,కార్మికులు,వ్యవసాయ కూలీ లు తగిన బుద్ధి చెప్పే వరకు ఊరుకోరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీఐటీయూ నుండి అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ,డివై ఎస్ ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025

# వనంపల్లి జైపాల్ రెడ్డి, చెన్నయ్య నేతృత్వంలో

## రాజేంద్రనగర్‌లో ఘనంగా కార్మికుల ర్యాలీ

మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్టీయూ, ఏఐటీయూసీ నేతల జెండా ఎగురవేత

రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా గొంతుక):



దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ అరంఘర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి నాయకత్వంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్టీయూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చెన్నయ్య, మండల అధ్యక్షులు జి. సాయిలు, ఏ. రాజు, శ్రీకాంత్ తదితరులు ముఖ్యంగా హాజరయ్యారు.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇ"కార్మిక హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం వచ్చింది. కార్మిక కోడ్‌లు అమలవుతున్నాయంటే 8 గంటల పని, కనీస వేతనాలు, సంఘాలు ఏర్పాటుచేసే హక్కులే పోతున్నాయి," అని విమర్శలు గుప్పించారు.బీఎన్ఎస్ చట్టాలను కార్మికులపై దాడికి మార్గంగా మలుస్తున్నారని నేతలు ఆరోపించారు. కార్పొరేట్ లాభాల కోసం కార్మికులను బలికెత్తుతున్న కేంద్రాన్ని తిప్పికొట్టే దిశగా ఈ సమ్మె జరుగుతోందన్నారు. సమ్మె ప్రధాన డిమాండ్లు: రూ.26,000 కనీస వేతనం 8 గంటల పనిదినం అమలుఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్,ఆశా, అంగన్వాడీ వర్కర్లకు గుర్తింపు,ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహణ,ఈ సమ్మెలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేష్, శేఖర్, విక్రం, అరుణ్, పెంటయ్య, నరసింహులు, నిరంజన్, మల్లారెడ్డి, కార్తీక్, శోభ, సునీత, లక్ష్మి వంటి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్

## పార్టీలో చేరిన బిజెపి పార్టీ మహిళలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి అలివేలు ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాపాలన, సంక్షేమ అభివృద్ధి, సుపరిపాలన మన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు పార్టీ బలోపేతం అయిందన్నారు.రాహుల్ గాంధీ పిలుపు మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలివేలు, సంగీత, శోభ, సుమిత, పార్వతీ, వరలక్ష్మీ, శిరీష, స్వప్న, కళ్యాణి, విజయ, 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండ లో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ రాస్తారోకో

వలిగొండ జులై 9 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలో బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీతో సహా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు ఆందోళన విరమింపజేశారు..కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు వెంకటేశం,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండె నరసింహ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, కలుకూరి రామచందర్,కొండే కిష్టయ్య,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు రుద్రపల్లి రామలింగం,జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము స్వామి, జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు చేగురి నరసింహ, కల్లుగీత కార్మిక మండల గౌరవ అధ్యక్షులు రేకల లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గర్దాసు నరసింహ, కెవిపిఎస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్, లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కదం తొక్కిన కార్మిక కర్షక నాయకులుబి అఖిల పక్ష పార్టీలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



భారతదేశవ్యాప్తంగా జరిగిన జాతీయ సమ్మె కు మద్దతుగా మధిర పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన వర్కర్లు ఆటో వర్కర్లు మున్సిపల్ వర్కర్లు ఎలక్ట్రికల్ వర్కర్లు వివిధ రంగాలకు చెందిన కార్మికులు కార్మిక సంఘ నాయకులు కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సభలో సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు ప్రసంగించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలను రూపొందించి కార్మికులకు సంఘం నిర్మించుకునే హక్కు పని గంటల హక్కు పని భద్రత హక్కు ఇతర హక్కులను అణిచివేయాలని కేంద్రం చూస్తోందని దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకొని రావాలని పంటలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని రైతాంగాన్ని ఆదుకోవాలని పంటలకు సరిపడా ఫెర్టిలైజర్స్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వర్కర్లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు హమాలీ వర్కర్లు ఆటో వర్కర్లు పని భద్రత కల్పించాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారుకేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక మతోన్మాద పోకడలను ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర మండల పట్టణ కార్యదర్శిలు మంద సైదులు పడకంటి మురళి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీ టీడీపీ మండలంలో అధ్యక్షులు మార్నీడు పుల్లారావు కోనేరు రాణిసిపిఐ మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు చెరుకూరి వెంకటేశ్వరరావు మరియు వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓలేటి చిత్రపటానికి ప్రముఖుల నివాళులు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు ఓలేటి రమేష్ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మధిర డివిజన్ సిపిఎం కార్యదర్శి మడుపల్లి గోపాలరావు జిల్లా సిపిఎం నాయకులు సామినేని రామారావు సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు సిపిఎం మండల కార్యదర్శి రాచబంటిరాము రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య మునుకుంట్ల సుబ్బారావు ఆలస్యం బసవయ్య వంకాయలపాటి సత్యనారాయణ ఆలస్యం శ్రీను ఆలస్యం రవి తోటకూరి వెంకట నరసయ్య రౌతు అప్పారావు సామినేని అప్పారావు అంబటి లచ్చయ్య కంచుమర్తి పుల్లయ్య వెచ్చ మంగపతి రావు నన్నక అప్పారావు ఎల్లంపల్లి చిన్న అప్పారావుజొన్నలగడ్డ సందీప్ రెడ్డితాత శ్రీను కొత్త మాస్ నరేష్ మైలవరపు లింగయ్య ఇని చెట్టి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ జులై 9 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని నాతాల గూడెం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు కలెక్టర్ వెంట హౌసింగ్ ఏఈ సూపరిండెంట్ ఎంపీడీవో ఏపీఎం ఏపీవో పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘం బిల్డింగ్ మంజూరు చేయాలని

# ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతి

భువనగిరి జూలై 9 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెంలో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటకు వచ్చిన నకిరేకల్. శాసనసభ్యులు వేముల వీరేశం కు సమభావన సంఘాల మహిళా సభ్యులు కలసి కొమ్మాయగూడంలో సమ భావన సంఘాల మీటింగ్లు జరుపుకొనుటకు బిల్డింగ్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి బిల్డింగ్ మంజూరయ్యేల కృషి చేస్తానని అన్నారు మహిళా నాయకులు వి బి కే లు ఎర్ర స్వప్న వీరమల్ల సురేఖ బాలగోని సంధ్య ఎర్ర సుమలత కల్లూరి రేణుక బాతుక పద్మ గిరిజాల సునీతలు .ఎమ్మెల్యే వీరేశం కు మరియు మారేపల్లి మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం

ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర ఉప్పల్ నియోజకవర్గం
ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే ,




ఉప్పల్ కేంద్ర కార్మిక సంఘాలు నేడు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా ఈసీఐఎల్ లోని %+ఎవీజ% కార్యాలయం వద్ద కాప్రా మున్సిపల్ కార్మికుల జాక్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్యగా సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెకు నాచారం, హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, చర్లపల్లి కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కేంద్ర నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ. 26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ కార్మికుల జాక్ నాయకుల మిరియాల సాయిలు, జాన్, శివయ్య, అరవింద్, సాలయ్య, జంగయ్య, మధు, కుమార్, సుదర్శన్, సాయి, ఆంజనేయులు, మోహన్, నర్సింహా, నర్సయ్య, సాలయ్య, లక్ష్మణ్, విజయ్, మహేష్, అనీల్, నాగమణి, మణెమ్మ, లక్షమ్మ, బాలమణి, విజయలక్ష్మి, ఉప్పలమ్మ, సునీత, పుష్పలత తో పాటు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ట్రస్మా చేసిన విద్యార్హత అనే కామెంట్ పై వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు చర్చకు సిద్ధం

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలను ఇబ్బంది పెట్టిన విద్యార్థి సంఘాల పేర్లు బయట పెట్టాలి
(పి డి ఎస్ యూ )(ఎస్ ఎఫ్ ఐ) (ఏఐఎస్ఎఫ్) (ఏ ఐ ఎస్ బి) (యు ఎస్ ఎఫ్ ఐ) విద్యార్థి సంఘాల డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా బుధవారం డబ్బుల కోసం ప్రైవేటు పాఠశాలలను బ్లాక్ మెయిల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ సి పి కి ఇచ్చిన ఫిర్యాదును వామపక్ష విద్యార్థి సంఘం తరఫున ఖండిస్తున్నాం ట్రస్మా చేసిన విద్యార్హత అనే కామెంట్స్ పై వామపక్ష విద్యార్థి సంఘా నాయకులు చర్చలకు సిద్ధం అని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యాక్షులు డి శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ కమిటీ బాధ్యులు కామెర దుర్గరాజు ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి కనికుంట్ల సన్నీ గౌడ్ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వామపక్ష విద్యార్థి సంఘా నాయకులు మాట్లాడుతూప్రైవేట్ పాఠశాల యజమాన్యం(ట్రాస్మా) ఉపాధ్యాయులు కలెక్టర్ సీపీ కి ఇచ్చిన వినతిపత్రలను వామపక్ష విద్యార్థి సంఘా నాయకులుగా తీవ్రంగా కండిస్తున్నాము.లేఖలో పేరుకున్నట్టు ఏ విద్యార్థి సంఘాలు బెదిరింపులు చేశారో ఎవరు డబ్బుల కోసం పాఠశాల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేశారో స్పష్టంగా చెప్పకుండా అన్ని విద్యార్థి సంఘాలను ఒకేలా చూడడం సరైన పద్ధతి కాదు!! దీనిని జిల్లాలోని వామపక్ష విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాలో 2 వర్గాల ట్రాస్మా అనే పేరుతో ఏర్పడి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యయాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు..ప్రభుత్వ నిబంధాలకు విరుద్ధంగా వ్యవహారిస్తూ రూల్స్ నీ తుంగలో తొక్కినారు తల్లితండ్రులను,విద్యార్థులను అధిక ఫీజులు వాసులు చేస్తూ, ఎవరికీ వారే కొత్తగా రూల్స్ పెట్టుకొని మోసం చేస్తూన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిచేసినా ఉత్తరల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో గతంలో ఉన్న ఫీజులు కాకుండా ఈ అకాడమిక్ లో ఫీజులు పెంచితే చట్ట పరమైన చర్యలు తప్పవు..అన్నప్పటికి జిల్లాలో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో వేలాది ఫీజులు పెంచి తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారు.పలు ప్రైవేట్ పాఠశాలలో బుక్స్,యూనిఫామ్స్ తో పాటు స్టేషనరీ వస్తువులు కూడా స్కూల్ ఆవరణలో పెట్టి అధిక ధరలకు అమ్ముతున్న విషయం తెలిసిందే...అదేవిధంగా వాటిని అడ్డుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం వాస్తవమే..అన్ని విద్యార్థి సంఘాలను ఒకేలా చూడడం అనేది బాధాకరం.వామపక్ష విద్యార్థి సంఘాలకు అంటూ చరిత్ర కలిగి ఉంది. వామపక్ష విద్యార్థి సంఘా నాయకులకు విద్యాభ్యాసం చేస్తూ తమ జెండాలను విద్యార్థి ఉద్యమాలలో అమరులైన వారి ఆశయాలను తమ బుజాల పై మోస్తున్నారు.వామపక్ష విద్యార్థి సంఘాలుగా ట్రస్మా యాజమాన్యలకి ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నం జిల్లాలో ఎక్కడ చర్చ పెట్టిన సరే వామపక్ష విద్యార్థి సంఘా నాయకులుగా మేము సిద్ధం.జిల్లాలో ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలకి కూడ ప్రభుత్వ నిబంధల ప్రకారం అసలు నడవటంలేదు...వామపక్ష విద్యార్థి సంఘాలుగా అనేక సార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు పలు అంశాలపై ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న దోపిడీలపై ఆర్.టి.ఐ యాక్ట్ కింద నోటీసులు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదు.. జిల్లాలో విద్యాశాఖ అధికారులు కూడా ప్రైవేట్ పాఠశాలలో యాజమాన్యలకు కొమ్ము కస్తూ ఉంటున్నారు. గతంలో మన జిల్లాలో సర్టిఫికెట్ సమస్యతో ఒక ప్రైవేట్ స్కూల్ విద్యార్థి ఒక తండ్రి పాఠశాల ముందు పురుగుల మందు తగిన విషయం ట్రాస్మా యాజమాన్యలు మర్చిపోయారు ఏమో. ఆ తండ్రి చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టడుతుండే ఏ ఒక్క ట్రస్మా యాజమాన్యం కనీసం హాస్పిటల్ కూడా వెళ్ళలేదు.కానీ వామపక్ష విద్యార్థి సంఘా నాయకులుగా వారికీ భరోసా ఇవ్వడంతో పాటు న్యాయం చేయడం. ట్రాస్మా యాజమాన్యం ఇచ్చిన నోటీసు సరైనది కాదు దీనిని విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా కండిస్తున్నాము.ట్రాస్మా పేరుకున్నాట్టు నకిలీ విద్యార్థి సంఘాలు ఏంటో పేరుతో సహా చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

# కార్మికులహక్కులజోలికొస్తే ఖబర్దార్ మోడీ

నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోడీ అని కార్మికులకు నష్టం కలిగించే4 లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో అఖిలభారత సార్వత్రిక సమ్మె పిలుపుమేరకు సిఐటియు, ఆధ్వర్యంలో చండూర్ మార్కెట్ యార్డ్ నుండి చండూరు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి. రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు, ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పవద్దని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, చాలీచాలని జీతాలతో కార్మికులు జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య,బి ఆర్ టి యు చండూర్ టౌన్ అధ్యక్షులు చొప్పరి దశరథ, గ్రామపంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శంకర్, పుష్పలత, నాగిల్ల లక్ష్మయ్య, కృష్ణయ్య, యాదయ్య, బిక్షమయ్య,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, బిపంగి నాగరాజు, ఇరిగి యాదగిరి, నల్లగంటి లింగస్వామి, కలమ్మ, రేణుక,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, నాగమణి, వివో ఎల చండూరు మండల అధ్యక్షులు యాదయ్య, హేల్యా, హమాలి యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, నాగరాజు, నాగేష్, కలమ్మ, రేణుక, బి ఆర్ టి యు నాయకులు మల్లేశం, వెంకటేశం, జిట్టగోని యాదయ్య, శేఖర్ రెడ్డి, పరమేష్, యాదయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు నకరికంటి బిక్షమయ్య, టి. యాదయ్య, అంజయ్య, ఏ.రాములు, నక్కపోతు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగారం మండలంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్




మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ మన ప్రియతమా నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిమన్యంపులిఅడవి తల్లి ముద్దుబిడ్డఆదివాసి ముద్దుబిడ్డ మన అందరి అక్క సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలు కేక్ కట్ చేసి సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన అక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న నిన్న ప్రతిపక్షంలో ఉన్ననేడు అధికారంలో ఉన్న బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమం కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలుకరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలను తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లుచేశారు ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటున్నాం

# డి ఏ లు విడుదల చేసి, పి ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలి





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి,జూలై 09:%-% చిన్నంబావి మండలం లోని వెలగొండ గ్రామంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ లు, పి ఆర్ సి లను వెంటనే ప్రకటించలని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, డిమాండ్ చేశారు,అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలగొండ, అమ్మాయి పల్లి,దగడ పల్లి, పెద్ద దగడ, పెద్దమారుర్ తదితర గ్రామాలలోని పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సర్దుబాటును శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను ఈ విద్యా సంవత్సరం లోనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె శివ శంకర్, ఉపాధ్యక్షులు కె పవన్ కళ్యాణ్, కోశాధికారి డి బాలరాజు, రాము, గోవింద్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ ఉద్యోగుల ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా కేంద్ర విద్యుత్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టడం జరిగింది ఈ ధర్నాలో డివిజనల్ ఇంజనీర్ డిఎస్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేయాలని ప్రైవేటు సంస్థలు విద్యుత్ సంస్థల నిర్వహణ చేయడం సాధ్యం కాని పని అని ఒరిస్సాలో విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు జరిగిన పరిణామాలు అందరికీ తెలుసునని అందుకోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో 1104 యూనియన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున బోయ మల్లేష్, జే. నరసింహ, 327 యూనియన్ తరపున విజయ్ కుమార్ నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో పి. తిరుమలయ్య మీర్జా షకీల్ బేగ్, సురేందర్ రెడ్డి అశోక్ అక్బర్ సంతోష్ రెడ్డి కృష్ణారెడ్డి సురేష్ ,యస్. సత్యనారాయణ , మిస్బావుద్దిన్ మల్లేష్ వెంకటేష్ నరసింహ శ్రీనివాస్, జాంగిర్ సత్తిరెడ్డి వెంకటాచారి,రాములు, రామాంజనేయులు పి.విశాల జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అనిత విజయ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# ఘనంగా సితక్క జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ గంగారం:



తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క జన్మదిన వేడుకలు ములుగు జిల్లా లీలా గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు అక్క సీతక్కకు పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి కేకు కట్ చేపించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ %ఁ% గంగారం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారన్న, జాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జడ్పీటీసీ ఈసం రామ సురేష్, జిల్లా నాయకులు లావణ్య వెంకటేశ్వరావు తదితర ఉమ్మడి మండల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025



# కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి

న్యూస్ టుడే , కేంద్ర కార్మిక సంఘాలు నేడు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బాల నరసింహ పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికుల జాక్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సమ్మెకు అఖిల భారత ఈ సమ్మెకు బోడుప్పల్,పిర్జాదిగూడ, మేడిపల్లి కాలనీ, కార్మికులు పాల్గొన్నారు. అనంతర మైసగళ్ళ బాల నర్సు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు.కేంద్ర నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ.26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప్పరి అంజయ్య కూడా పాల్గొన్నారు

## తెలంగాణకు యూరియా కేటాయింపులు
# తగ్గించడం తీవ్ర అన్యాయం...!:

ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణకు అవసరమైన యూరియా మొత్తాన్ని కేటాయించకుండా రాజకీయ ప్రేరణలతో ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయమని మండిపడ్డారు.ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధిస్తూ బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించి సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.2025 ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు కేటాయించిన యూరియా గతేడాది 60,000 టన్నులుఈ సంవత్సరం కేవలం 30,000 టన్నులు45% తగ్గింపుతెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎఫ్సీఎల్ ఉత్పత్తి చేసిన యూరియా కూడా తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని ఖండించారు.మూడు ప్రధాన డిమాండ్లుగతేడాది స్థాయిలో యూరియా కేటాయింపులను వెంటనే పునరుద్ధరించాలి.ఆర్ఎఫ్సీఎల్లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాలి.రాజకీయ ప్రేరణలకంటే రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.రైతులు క్షోభకు గురికాకూడదుతెలంగాణ రైతులకు న్యాయం జరగాలి.



# ఘనంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ జన్మదినవేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటిసి మహేష్ గుప్తా మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 09:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్ర అభివృద్ధి ప్రదాత, మండల జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అనుచరుడు, బాల స్నేహితుడు తాజా మాజీ సర్పంచ్ జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించిన పబ్బ మహేష్ గుప్తా, ఈ కార్యక్రమంలో శివంపేట మండల పెద్ద సంఖ్యలో పాల్గొన పీఎంజి యువసేన సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోచూపు కలిగించి

వెలుగు నింపిన ఉచిత కంటి వైద్య శిబిరం ఐదు రోజులుగా నిరంతరంగా కొనసాగుతున్న సేవలు
రెండవ రోజు నుండి ఇప్పటి వరకు 52 మందికి శస్త్రచికిత్సలు పూర్తి మిగతా రోజుల్లోనూ కొనసాగనున్న వైద్య సహాయం ప్రజా గొంతుక. జులై 10:



కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఐదవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఇప్పటి వరకు మొత్తం నాలుగు వేల మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు. ఐదవ రోజు ఒక్క రోజులోనే వెయ్యిమందికిపైగా ప్రజలు విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఏడువందల మందికి పరీక్షలు నిర్వహించగా, ముప్పై ఐదుగురు కంటి శుక్లం (కాటరాక్ట్) చికిత్సకు ఎంపికయ్యారు.ఇప్పటికే రెండవ రోజు నుండి 52 మందికి శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. నాలుగు రోజుల వ్యవధిలో వెయ్యి ఐదొందల మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.."చూపు లేనివాడి బాధ చెప్పలేం. ఇప్పుడు కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేవు. అందుకే ప్రతి మండలంలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటివరకు రెండు వేల తొమ్మిది వందల మందికి పరీక్షలు జరిగాయి. ఇంకా రెండు రోజులు శిబిరం కొనసాగుతుంది. అందరూ ఉపయోగించుకోవాలి.వైద్యుడు డాక్టర్ అలెక్స్ పేర్కొన్నరు"ఈ మధ్యకాలంలో అన్ని వయసులవారికీ కంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. చాలామందిలో శుక్లం ఉన్నా గుర్తించలేకపోతున్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు అవసరం."చూపు చికిత్స కోసం వచ్చినవారు అనుభవాలు:కేశవమ్మ %-% ఇందిరానగర్:"నాలుగు సంవత్సరాలుగా కంటికి సరిగ్గా కనిపించడం లేదు. ఇక్కడ పరీక్షల్లో శుక్లం ఉందని చెప్పారు. ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. చాలా ఆనందంగా ఉంది."నర్సయ్య %-% బండలగూడ"ఇలాంటి శిబిరాలు మాకు జరిగాయి అంటే నిజంగా దేవుడి దయ. ఇల్లు దగ్గరే పరీక్షలు, మందులు, గ్లాసులు అన్నీ ఉచితంగా ఇచ్చారు. పేదవాళ్లకు ఇది గొప్ప అవకాశమే."కార్యక్రమంలో పాల్గొన్నవారు: రచ్చ శ్రీరాములు, నరేందర్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు.

# మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

సహకారంతో మొండి కట్ట చెరువు సాంక్షన్.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



దామెర భీమనపల్లి శివారులో ఉన్నటువంటి మొండి కట్ట చెరువుకు తూము మరియు అలుగు మరమ్మత్తులు కట్టకు కంపచెట్లు తొలగింపుకు మునుగోడు ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరైనటువంటి నిధులను గవర్నమెంట్ 8 లక్షలకు టెండర్ వేయడం జరిగింది. ఆ యొక్క టెండర్ తీసుకున్నవారు , ఈ రోజు ఆ పనిని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ. డి ఈ. ఏ ఈ తో, భీమనపల్లి మాజీ సర్పంచ్ కుంభ శ్రీనివాస్ రెడ్డి కమ్మగూడ మాజీ సర్పంచ్ నిర్మల లుర్దయ్య,మలిగిరెడ్డి గోపాల్ రెడ్డి , గోడ్డేటి నరసింహ ,మర్నేని ప్రశాంత్, మునగాల జగల్ రెడ్డి ,చిలువేరు రమేష్ , చిలువేరు నరేష్ ,జిల్లా కృష్ణయ్య ,మలిగిరెడ్డి వెంకటరెడ్డి ,చిలువేరు శంకర్ ,మునగాల అంతిరెడ్డి , కొండూరు శేఖర్ గుప్తా బాబు, మార్నేని సుధాకర్ ,ఎరునేటి దానయ్య ,మర్నేని చెవూరీలు చెవిరీలు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక వ్యాసం

జై గురుదేవ్ జై జై గురుదేవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :



– భారతీయ సంస్కృతిలో గురువు స్థానమే ఎంతో గొప్పది. ఆషాఢ శుద్ధ పౌర్ణమిని "గురు పౌర్ణమి"గా దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మన గొప్ప సంప్రదాయం. ఈ రోజు గురువులను స్మరించుకోవడం ద్వారా జ్ఞానం పట్ల, గురు పట్ల మన గౌరవాన్ని తెలియజేస్తాం.వేదవ్యాస మహర్షికి నూతన వందనాలుగురు పౌర్ణమి పండుగ యొక్క మూలం వేదవ్యాస మహర్షి. వేదాలను సంపాదించి, మహాభారతాన్ని రచించి, లోకానికి జ్ఞాన జ్యోతి కలిగించిన ఆయనకే మొదటిగా మన వందనం. వ్యాసపూర్ణిమ అనే పేరుతో కూడా పిలువబడే ఈ పండుగ, జ్ఞాన మార్గంలో మన ప్రథమ గురువైన వేదవ్యాసునికి అర్పించబడిన నివాళి.నల్లమల అడవుల గురుపుంగవుడు %-% సాధు నర్సోజీ మహరాజ్ఈ తరం పుణ్యాత్ములలో ఒకరిగా పేరుగాంచిన శ్రీ సాధు నర్సోజీ మహరాజ్ కర్నూలు జిల్లా తాడూరులో జన్మించారు. 110 సంవత్సరాల వయస్సులో ఉన్న ఓ మునిశ్వరుడి నుంచి శ్రీశైలంలో మంత్రోపదేశం పొందిన మహరాజ్ గారు, అనంతరం శ్రీ దత్తాత్రేయ భక్తునిగా మారి, ఆయుధాలేని జీవితాన్ని అర్పించుకున్నారు.అయోధ్య, కాశీ, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలు సందర్శించిన వారు, శ్రీశైలంలోని ఉమామహేశ్వర క్షేత్రానికి కాలినడకన తరచూ వెళ్లేవారు. ఆయన ఉన్నత తపస్సు కారణంగా అడవి జంతువులు కూడా అతనిని గౌరవించేవని భక్తులు చెబుతారు.తాడూరులో దత్త పీఠంతాడూరు శివారులో ఉన్న తన స్వంత భూమిలో శ్రీ గురుదత్త పీఠాన్ని స్థాపించిన మహరాజ్, అక్కడ భక్తులతో రోజూ దత్త నామస్మరణ, రామ నామ సంకీర్తన చేస్తూ ఆధ్యాత్మికతను పరచారు. ఆయన ఆశీర్వాదంతో అనేకమంది సంతానం లేని వారికి సంతానం కలిగింది, వివాహ సమస్యలు తొలగిపోయాయి, గృహ శాంతి కలిగింది అని అనుభవించిన భక్తుల అనుభవాలు చెబుతాయి.భక్తులు నమ్మిన జీవగురుతెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో నారాయణపేట, మక్తల్, ఇతర గ్రామాల వరకు ఆయన పేరు విస్తరించింది. ఆయన చేతుల మీదుగా ప్రతిష్ఠించిన అనేక ఆలయాలు నేటికీ చలామణిలో ఉన్నాయి. గురుదేవులు దత్త లోకానికి వెళ్లి ముప్పై సంవత్సరాలు గడుస్తున్నా, ఆయన సమాధి వద్ద నేటికీ భక్తులు పూజలు చేస్తూ నెమ్మదిగా వారి జీవితాలను ముందుకు తీసుకెళ్తున్నారు. శతకోటి వందనాలు గురుదేవులకు %-% జై గురుదేవ్ ప్రత్యేక వ్యాసకర్త : మండికారి బాలాజీ అడ్వకేట్

# విజయవంతంగా కొనసాగుతున్న విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జులై 9,





విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ,కందిమల్లపల్లి , ఆంధ్ర ప్రదేశ్ వరకు జరుగుతున్న పాదయాత్ర విజయవంతంగా సాగుతుంది,ఈ కార్యక్రమంలో నాల్గవ రోజు జరుగుతున్న పాదయాత్రలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొని కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున 5000/- రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర పాదయాత్ర విజయవంతంగా జరగాలనీ, ఈ పాదయాత్ర ద్వారా విశ్వకర్మ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అన్నారు, అలాగే ఈ చైతన్య యాత్రకు ఎవరైనా పెద్దలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ వారిని సంప్రదించాలని కోరారు, విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్వావలంబనకు రాజకీయ సామాజిక సాధికారతకు కృషి చేసేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఈ పాదయాత్ర నిర్వహిస్తోంది. విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలు ఇకపై ఉండకూడదు అంటే మనందరం సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడికి లబ్ధి చేకూరేలా మనం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు జరిగేటట్లు ప్రతి నిరుపేద విశ్వబ్రాహ్మణుడికి న్యాయం జరిగేట్లు మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అడుగడుగునా విశ్వబ్రాహ్మణులను రాజకీయ చైతన్య దిశగా నడిపించేందుకు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం విశ్వనాధుల పుష్పగిరి, రాచకొండ రాజశేఖర్, బాల నరసింహా చారి, ఆంజనేయులు ఆచారి, గుగ్గిళ్ళ సతీష్ చారి, రంజిత్ చారి మరియు విశ్వకర్మ నౌలెడ్జ్ సెంటర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, రాజేందర్ చారి, సునంద మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అఖిల భారత సమ్మెలో పాల్గొన్న... నడికుడ శివ

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గము కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ%శీ% కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మచారి, చంద్రశేఖర్, బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.




# మర్రిగూడ మండల కేంద్రంలో.

అఖిల భారతసార్వత్రిక సమ్మె.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండలకేంద్రంలో దేశవ్యాప్త సమ్మెను ఈరోజు. ఏఐటీయూసీ మరియు సిఐటియు, ఏ ఐ కె ఎస్, బి కె ఎం యు గీతా పనివారల సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహించడం జరిగింది. బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న 44 చట్టాల నుండి 20 చట్టాలను 2020లో సంవత్సరంలోనే ఈ మోడీ ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తేవడం జరిగింది. ఈ నాలుగు కోడ్ చట్టాల ద్వారా శ్రామికులకు 8 గంటల నుండి 10 గంటల వరకు పని గంటలు పెంచే విధంగా కార్పొరేటర్ వ్యవస్థలక అనుకూలంగా ఈ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను చేయడం జరిగింది. 282 చట్టం ప్రకారం ఈ లేబర్ కోడు అదునుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వ్యవస్థలకు కట్టబెట్టే విధంగా ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వం మోసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి రెడ్డి, మరియు సిఐటియు జిల్లా సహకార దర్శి ఏర్పుల యాదయ్య మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్ జక్కల అంజయ్య అంగన్వాడి మండల కార్యదర్శి రమాదేవి, ఆశా వర్కర్ మట్టం భాగ్యమ్మ జంపాల వసంత, నీలకంఠం రాములు వేముల సత్తయ్య ,జిల్లా బాలకిషన్ ,జిపి వర్కర్ నక్క నరసింహ, అబ్బన గోని కృష్ణయ్య ,జామచంద్రయ్య ,రామలింగ చారి ,కొట్టం నజీర్ యాదయ్య, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్‌ల పరిష్కారాన్ని వేగవంతం

ప్రజా గొంతుక న్యూస్ జులై 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి సంస్థ, కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఉద్యోగుల సంక్షేమం కోసం చేపట్టిన “ప్రయాస్” (ప్రమోట్ రిజల్యూషన్ ఫర్ అష్యూర్డ్ యాక్సెస్ టు సోషల్ సొసైటీ) కార్యక్రమం కొత్తగూడెంలోని సీఎంపీఎఫ్ కార్యాలయంలో రీజినల్ కమిషనర్ కనకమ్మ అధ్యక్షతన విజయవంతంగా జరిగింది.ఈ సమావేశంలో పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు మరియు సీఎంపీఎఫ్ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు సంబంధించిన సిబ్బందితో కనకమ్మ సమగ్ర చర్చలు జరిపారు. ముఖ్యంగా సి-కేర్ పోర్టల్ ద్వారా క్లెయిమ్‌లను పరిష్కరించే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారాలను కనుగొనడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. సీఎంపీఎఫ్ క్లెయిమ్‌లను సి-కేర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్నప్పుడు తలెత్తే వివిధ సమస్యలను ఈ సమావేశంలో నివృత్తి చేశారు.ఈ సందర్భంగా రీజినల్ కమిషనర్ కనకమ్మ మాట్లాడుతూ, గత జూన్ నెల నుండి సీఎంపీఎఫ్ ప్రతి నెలా సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు మరియు సంబంధిత సీఎంపీఎఫ్ సెటిల్‌మెంట్ సిబ్బందితో కలిసి ఈ “ప్రయాస్” కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. క్లెయిమ్‌ల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు. , సి-కేర్ పోర్టల్ ద్వారా సీఎంపీఎఫ్ క్లెయిమ్‌ల పరిష్కారంలో “జీరో పెండెన్సీ” సాధించిన కొత్తగూడెం ఏరియా మేనేజ్‌మెంట్‌ను రీజినల్ కమిషనర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ ధన్‌బాద్ నుండి ఫైనాన్స్ మేనేజర్ అరుణ్ ప్రకాష్, సీఎంపీఎఫ్ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి, డి.జి.ఎం. (పర్సనల్) జి.వి. మోహన్ రావు, మరియు ఇతర సంబంధిత పర్సనల్ డిపార్ట్‌మెంట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సింగరేణి ఉద్యోగుల క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ఆశిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

సార్వత్రిక సమ్మె లో పాల్గొన్న వందలాది మంది కార్మికులు
జి ఓ 282 రద్దు చేయాలి సీఐ టి యు జిల్లా ఉపాధ్యక్షురాలు మంగ




కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,కనీస వేతనం 26000 వేల కు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐ టి యు జిల్లా ఉపాధ్యక్షురాలు మంగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం నాడు సీఐ టి యు చేపట్టిన ఆందోళనలో భాగంగా మొదట దోల్తాబాద్ బస్టాండు నుండి తెలంగాణా చౌరస్తా తల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేసి కనీస వేతనం 26000 వేలకు పెంచాలని ,అదేవిధంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని 12 గంటల పని భారాన్ని థ్గించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐ టి యు పెద్ద ఎత్తున రాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి యు నాయకులు శేఖర్,ఆశ వర్కర్ ప్రశాంతి,ప్రసన్న,లక్ష్మి నరసమ్మ,అంగన్ వాడి టీచర్ విజయ,పద్మ,కవిత,సంగమేశ్వరీ,అనసూయ,అయలు,గ్రామ పంచాయతీ కార్మికులు,లోటస్ చాక్లెట్ కంపనీ కార్మికులు పాల్గొన్నారు.

# దోపిడీ పోవాలి వెట్టిచాకిరి చేయలేము

కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో సిఐటియు,ఏఐటియుసి కార్మిక ,రైతు ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీతో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ఎండి జాంగిర్, సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దొడ్డిగల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎండి జాంగిర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నాలుగు విధానాలు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ రోజు జాతీయ స్థాయిలో నిరసన ర్యాలీ లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. దీనిలో భాగంగానే చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టడం జరిగిందన్నారు.బిజెపి అధికారంలో కి వచ్చిన పదకొండు సంవత్సరాల కాలంలో అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోని వచ్చి నలభై ఎనిమిది కార్మిక చట్టాలను రద్దు పరచి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చి కార్మికులను రోడ్డున పడే స్థితి తీసుకు వచ్చింది అన్నారు. దోపిడీ పోవాలి రోజుకు ఇరవై నాలుగు గంటలు పని వెట్టి చాకిరీ చేయలేము ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలను మోడీ వచ్చాక రోజుకు పన్నెండు గంటలు పని చెయ్యాలని జీ. ఓ. తీసుకోని రావడం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మిక, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు కుజగ్రహం యొక్క విశిష్టతను తెలిపిన ఉజ్జిని మంజుల

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




విద్యార్థినీ విద్యార్థులకు సూర్యోదయం సూర్యాస్తమయం సమయంలో ఉండే ఎర్రని సూర్యుణ్ణి పరిచయం చేస్తూ ఆ రంగులో ఉండే కుజగ్రహం )( మార్స్ )విశిష్టతను తెలుపుతూ మనం వాడే ఎరుపు రంగులో ఉండే ఆపిల్ డ్రాగన్,రెడ్ చెర్రీ దానిమ్మ పండ్లను,టమాటో, రెడ్ క్యాప్సికం,ఎర్రని మిర్చి కూరగాయలను,కారం,ఎర్ర పప్పులను పరిచయం చేస్తూ ఎరుపు రంగు ప్రాముఖ్యతను తెలుపుతూ మన రక్తం ఎరుపు రంగుని జంతువులు పక్షుల రక్తం కూడా ఎరుపు అని ప్రైమరీ రంగులలో ఎరుపు ఒకటని ఎరుపును మన కళ్ళు తొందరగా గుర్తుపడతాయని త్రీనిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులను ధరించి అలరించారు.ఈ కార్యక్రమంలో త్రీనిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బిక్షపతిరావు గారు,సమన్వయకర్తలు పి అనూష చందన జ్యోతి ప్రీతి లక్ష్మీ ప్రియ నీరజ శివాని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025



# ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీగా రెడ్డి గళ్ళ అజయ్

నూతనంగా నియమితులైన మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ... ఐఎన్టియుసి మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గా సర్ధార్ నగర్ గ్రామానికి చెందిన రెడ్డిగళ్ల అజయ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం కానిస్టెన్సి ఐఎన్టియుసి ప్రెసిడెంట్ నడికుడ శివ మరియు జెల్పల్లి మున్సిపల్ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ చింతకింది నవీన్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ దానిని హెరాల్డ్ రాజ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.



# బిసి పొలిటికల్ జేఏసీ మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామ నివాసి తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ నియమించడం జరిగింది . తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతు ఇట్టి ఎన్నికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జెట్ట కృష్ణ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది .



# ఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వ పాఠశాలలో ఐడి కార్డ్స్ పంపిణీ

కందుకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ పంపిణీ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో. ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడెంటి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఫౌండేషన్ చైర్మన్ మోటి రమేష్ జనరల్ సెక్రెటరీ చిందం ప్రశాంత్ కోశాధికారి కందడి శ్రీనివాస్. పాముల కృష్ణ. చిందం వినోద్ కందడి కుమార్ పట్నం సురేష్. ఎగ్గిడి జగదీశ్వర్. ఎగ్గిడి అనిల్. ఎడ్ల రవి మార్చ శ్రీనివాస్ మరియు పాటశాల జి హెచ్ ఎం కవిత శ్రీమతి మంజులత రెడ్డి శ్రీమతి లక్ష్మీ దేవి శ్రీమతి కాంచన జ్యోతి. గోపాల్ జి మొదలగువారు పాల్గొన్నారు

# కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..

బి దత్తు నాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ%శీ% కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మచారి, చంద్రశేఖర్, బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.బి.దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

# పురపాలక సంఘ విధి విధానాలు రెవెన్యూ,పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ వివిధ అంశములపై వక్తృత్వ,వ్యాస రచన పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల విద్యార్థిని విద్యార్థులకు బుధవారం పురపాలక సంఘ విధి విధానాలు, రెవెన్యూ, పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ వివిధ అంశములపై వక్తృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీను, శానిటరీ ఇన్స్పెక్టర్ యం.అశోక్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర వాస్తవ్యులు వేముల నాగేశ్వరరావు మనవడు వేముల శ్రీనివాస్ రావు వారి సతీమణి ఉమాదేవి కుమారుడు మోనిత అన్నయ్య లిఖిత్ పుష్కర్ ( ఆస్ట్రేలియా ) పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు లిఖిత్ పుష్కర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం

దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడుతూ %-%"గత ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ, ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు ప్రధానంగా చేసిన డిమాండ్లు:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలిసమాన పనికి సమాన వేతనం కల్పించాలికనీస వేతనం ?26,000గా నిర్ణయించాలిరైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలినిత్యావసర ధరలను నియంత్రించాలిఆర్పీలకు జి.ఓ. 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలిరద్దయిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలిఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గమనించి,"మీ న్యాయమైన డిమాండ్లకు నేను పూర్తిగా మద్దతుగా నిలుస్తాను. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాను. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడి పోరాడతాను" అంటూ భరోసా కల్పించారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక మహిళా ను ఏకవచనం తో విమర్శించడం ఎంతవరకు సమంజసం

ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి, జూలై 09:%-





%చిన్నంబావి మండలంలో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ నిన్న పెద్దమార్ గ్రామంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సోమేశ్వరి అని ఏక వచనంతో ఎలా విమర్శిస్తారు అని ప్రశ్నించారు. గతంలో మా మాజీ ఎమ్మెల్యే విలేకరులకు చిన్నంబావిలో ప్లాట్లు ఇచ్చి ఇందులో ఇండ్లు కట్టమని కాంట్రాక్టర్కు ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది పాత్రికేయ మిత్రులు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని తమకు క్వాలిటీగా ఇల్లు కట్టివ్వాలని కొంత ఖర్చయినా భరిస్తామని వాళ్లు మాట్లాడుకోవడం జరిగింది తప్ప మేము ఎక్కడ కూడా కాంట్రాక్టర్కు డబ్బులు ఇవ్వమని ఏ విలేకరికి కూడా చెప్పలేదు చెప్పినట్లు నిరూపిస్తే మేము దేనికైనా సిద్ధం అదేవిధంగా చిన్నంబావి మండల కేంద్రంలో 195 సర్వే నంబర్ లో మేకల కృష్ణ,చిన్నారెడ్డి, ఉడుతల బజారు, బక్కన్న, దగ్గర వారు కొనుగోలు చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఉన్నాయి. వారి దగ్గర అయినా వారి ఇండ్లను కూలగొట్టి మరి వాళ్ల మీదనే అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారు. అయితే మీరు నీతివంతమైన మంత్రి అయితే చిన్నంబావి మండల కేంద్రంలో ఎండోమెంట్ భూమిలో ఎన్ని అక్రమ భవనాలు నిర్మించారు అందులో మీ అనుచరులు ఎంతమంది ఉన్నారో అందరికీ తెలుసు ఏ ఒక్కరికి కూడా ఎలాంటి రిజిస్ట్రేషన్ గానీ ఆధారాలు గాని పర్మిషన్స్ గాని లేవు అయినా అటువంటి వారి మీద హైడ్రా ఉపయోగించి ఎందుకు కూల్చడం లేదు అదేవిధంగా హనుమంతరావు అనే కాంట్రాక్టర్ కొప్పునూరు గ్రామంలో ఎలాంటి కమ్యూనిటీ హాల్ నిర్మించకుండా ఐదు లక్షల రూపాయల బిల్లు ఏ విధంగా చేయిస్తారు దినికి సంబంధించిన ఎంబీ నెంబర్ ఏ/75/23-24 ఇవి సిడిపి నిధులు ఏ విధంగా ఎత్తుకుంటారు ఇంకా మండలంలో ఎన్ని జరుగుతున్నాయో ఇటువంటివి అని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దదగడ రైస్ మిల్లులో గత సంవత్సరం వడ్ల దొంగతనం మంత్రి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ తమ్ముని ప్రమేయం ఉందని ఎఫ్ఐఆర్ చేసి కూడా ఈరోజు వరకు దోషులను ఎందుకు అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అదేవిధంగా లక్ష్మిపల్లి శ్రీధర్ రెడ్డి హత్య జరిగింది 14 నెలలవుతున్న హంతకులను ఎందుకు పట్టుకోవడం లేదు అధికారం మీదే కదా హత్య జరిగిన రోజు ఆవాక్కులు చవాక్కులు మాట్లాడారు కదా నిందితులు ఎవరు అనేది ఎందుకు తేల్చడం లేదు మేము ఇంకా బలంగా తయారవుతాము కానీ ఎలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదు దీనికి తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ, ఉమ్మడి మండలాల వ్యవహారాల ఇన్చార్జి గోవింద్ శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల మాజీ అధ్యక్షుడు ఈదన్న యాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు మద్దిలేటి, జయగౌడు, రామన్ గౌడు, శివారెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కురుమయ్య, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గురు పౌర్ణమికి ముస్తాబవుతున్న సాయి మందిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరం లో గురువారం నాడు గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి బాబా వారి మందిరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. భక్తుల సహకారంతో నూతనముగా 10 లక్షల రూపాయల వ్యయంతో ఆలయం ముందు షెడ్ నిర్మాణం జరిగిందని, అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం పక్కన ఆడవారికి మగవారికి వేరే వేరే భోజనం జరిగేటట్లు ఏర్పాట్లు తీసుకుంటున్నామని 4,000 మందికి భోజనం అలాగే సుమారు 7000 మంది భక్తులకు ఉచిత బూంది ప్రసాదం, అదేవిధంగా వచ్చే భక్తులు అందరికీ క్యూ సిస్టంలో దర్శనం అయ్యే విధంగా మరియు బాబా వారి ఆలయం పూలతో అలంకరణ పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి నాడు శ్రీ సాయి బాబా వారి దర్శించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలి

సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం, రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఐ సి వి యు ఆధ్వర్యంలో ధర్నా
ప్రజా గొంతుక న్యూస్,(జులై 09)సూర్యాపేట ప్రతినిధి:




భారతీయ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణ యోచనను విరమించుకొని,ఎల్ ఐసీ ని కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దారా దత్తంగా అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం, రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి చేపట్టిన ధర్నాకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ప్రకటించగా, సిఐటియు జిల్లా కమిటీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఎల్ఐసి పాలసీలపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో క్లెయిమ్ లు చెల్లించకుండా పన్ను ఎగవేత దారులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని ఆక్షేపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సూర్యాపేట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్,మోహన్ సింగ్, డి, ప్రభాకర్, కోశాధికారి నరేష్ కుమార్, సహాయ కార్యదర్శి మచ్చ సంజీవయ్య, చాంద్ పాషా, ఎల్లేష్ కుమార్, శంకర్, ఎల్ఐసి ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిల్లంచర్ల కృష్ణయ్య, బోళ్ల వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సారెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాల వెంకటరెడ్డి, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నీల శ్రీనివాస్, ఐ సి వి యు ఉమెన్ సబ్ కమిటీ సభ్యురాలు సువర్ణ, శివకుమార్, చెరుకు ఏకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో లేజర్ ట్రీట్మెంట్ సేవలు

శ్రీ గణేష్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎం, మీనాక్షి ప్రజా గొంతుక న్యూస్, (జులై 09)సూర్యాపేట:




ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటి లేజర్ ట్రీట్మెంట్ సెంటర్ ను బంగారమ్మ ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గణేష్ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ ఎం.మీనాక్షి తెలిపారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లేజర్ సెంటర్ కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత శ్రీదేవి బార్ సమీపంలోని శ్రీ గణేష్ ఆసుపత్రిలో లేజర్ సెంటర్ ను ఏర్పాటు చేసి విజయవంతంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ లేజర్ సెంటర్లో హైడ్రాఫిషియల్, డయోలైజర్, క్యూస్విచ్ ఎండియర్ లేజర్, రిమూవల్ కార్బన్లైజర్ ఫీల్, పిఆర్పి మెత్ తెరపి, గ్రోత్ ఫ్యాక్టర్ తెరపి, లేజర్ డెర్మట్ థెరపీ, లేజర్ లైట్ థెరపీ, పిఆర్పి మీసో తెరపి, కోటరీ కెమికల్ రిడక్షన్ ఫీల్స్, హెయిర్ రిడాక్షన్ వంటి లేజర్ తెరపి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ లేజర్ సెంటర్ ద్వారా జుట్టు రాలడం వంటి సమస్యలకు చెక్ పెట్టడంతో పాటు బట్ట తలపై జుట్టు పెరిగేలా చేసేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే మొటిమలు,మచ్చలు, మొహంపై ఘూట్ల తో పాటు అవాంచిత రోమాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఇలాంటి ట్రీట్మెంట్ కు జిల్లా వాసులు హైదరాబాద్ వంటి మహా నగరాలకు వెళ్లకుండా ఇక్కడ మన ప్రాంతంలోనే లేజర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లేజర్ సెంటర్ ద్వారా చేసే అన్ని రకాల చికిత్సలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రవీందర్, హాస్పిటల్ స్టాఫ్ శేఖర్, నరేందర్, పాషా, స్వాతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# "ఇందిరమ్మ ఇండ్ల" పంపిణీలో రేవంత్‌సర్కార్‌రికార్డ్

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ)::09:



సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం రోజు ఇండ్లు నిర్మించుటకు ముగ్గు పోయడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలో పేద కుటుంబాలకు ఇండ్లు ఇస్తాము అని ఆశ చుపెట్టినప్పటికి వారి ఆశ ఆశలుగానే ఉండవద్దు అనే ఉద్దేశ్యంతో అసలయిన నిరుపేద కుటుంబాలకు రాని ఇండ్లుఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం లో ఆ పేదలకు ఇండ్లు మంజూరు అవ్వడం అనేది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు,అదేవిధంగా ఇండ్లు రానివారు అసంతృప్తి తో ఉండకూడదు తప్పకుండా మరి కొద్ది రోజుల్లో నిరుపేద కుటుంబాలకు మరి కొన్ని ఇండ్లు మంజూరు అవుతాయి అని ప్రజలకు తెలియజేశారు,ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి వరుసగా పథకాలు అమలు అవుతునే ఉన్నాయి, మహిళలకు ఫ్రీ బస్సులే కావొచ్చు, వంట గ్యాస్ సబ్సిడీ రూపకంగ కావొచ్చు, ఇంటి కరెంటు కు సంబంధించి జీరో బిల్లులు కావొచ్చు, కొత్త రేషన్ కార్డులే కావొచ్చు, పేదింటి బిడ్డలకు సన్న రేషన్ బియ్యం కావొచ్చు ఇలా ఎన్నో పథకాలను అమలు చేసి నిరుపేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను వారి స్థితిగతులను తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా పథకాలను వారి ముందే ప్రవేశపెట్టిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు,ఇప్పుడు రాబోయే స్థానిక ఎన్నికలలో అందరూ ముందుండి మన ప్రభుత్వాన్ని గెలిపిస్తూ ముందుకు నడవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.రామ్మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేషం, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు మనోహర్,ఇట్టబోయిన కనకచంద్రం, గ్రామశాఖ అధ్యక్షులు బండి బాలయ్య, చింతల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకోజు శ్రీశైలం, మేక మల్లేశం, ఎన్ మహేందర్, ఏలూరి ప్రసన్న భాస్కర్, బండి అనూష గణేష్, పంచాయతి కార్యదర్శి రజియా, మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను రెచ్చగొట్టే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక,వ్యతిరేక విధానాలు

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, జూలై 09:%-







%చిన్నంబావి మండలంలో కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం 26వేల రూపాయలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆశ,అంగన్వాడి, గ్రామపంచాయతీ,ఇతర కార్మికులతో మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, సిఐటియు మండల కన్వీనర్ ఎం.వెంకటేష్, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు, అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు గోవిందమ్మ,ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, కృష్ణవేణి, రామచంద్రమ్మ, పార్వతి, యశోద భాయ్, సిఐటియు మండల నాయకులు దర్గా స్వామి,వెంకటస్వామి, అత్తర్ భాష, ఇతర కార్మిక సంఘాల నాయకులు రాజు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025

# పెద్దపులి నాగారం గ్రామంలో.. విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం ఆనుకొని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నయి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అభి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి వెంటనే తీయిస్తానని తెలియజేయడం జరిగింది మరియు గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయం దగ్గర ఒక వేప చెట్టు ఉండడం వలన అక్కడ ఉన్నటువంటి నాలుగు ఐదు ఇండ్లలో కరెంట్ షాట్ రావడం జరుగుతుంది ఈ విషయాన్ని కూడా ఏఈ చక్రపాణి కి తెలియజేయడం జరిగింది వర్షాకాలం కాబట్టే గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో కరెంటు సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్లలు చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుంచి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది

# 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

ములకలపల్లి లో కార్మిక వర్గం ఎర్ర దండు కవాతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి ప్రజా గొంతుక జులై 9 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి:బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి యూసుఫ్ లు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు,ఏఐటియుసి,టియు సిఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి కార్మికుల కడుపు గొట్టే ప్రయత్నం చేస్తుందని కార్మికులు శ్రమను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దార దత్తం శేష అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు.నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు,యాజమాన్యం దగ్గర బేరసారాల హక్కు,వేతన పెంపుకు కోల్పోయే పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.29 కార్మిక చట్టాలు రక్షణ కొరకు కార్మిక వర్గం నిత్యం ఐక్య పోరాటాలలో కార్మికులు పాల్గొనాలని అన్నారు.8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను అన్యాయం చేసేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని బిజెపి విధానాలను వ్యతిరేకించాలని అన్నారు.రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు అయితే భవన నిర్మాణ కార్మికులు తీవ్ర నష్టం జరుగుతుందని పాత కార్మిక చట్టాలను హక్కులను పరిరక్షించేందుకు కార్మికులు ఉద్యామించాలని అన్నారు.స్కీ వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడి దారి బడా కార్పొరేట్ దారులకు అనుకూలంగా వ్యవహరించే విధంగా ఉన్నాయని శ్రామికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు ను అదానీ,అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలను మార్చుతున్నారని కార్మికుల పొట్టా గొట్టే లేబర్ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాజ్యాంగ ప్రాథమిక హక్కులను లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు నడుం బిగించి ఫాసిస్టు ప్రభుత్వం పై పోరుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నార.బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 10 పని గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గానికి రక్షణ గా ఉన్న 29 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బ ధనలక్ష్మి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే జబ్బర్,సిఐటియు నాయకులు గంటా శ్రీనివాసరావు,ఓరుగంటి శ్రీను,పుల్లరావు,బుగ్గా వెంకట నర్సమ్మ,బుగ్గారపు సత్యనారాయణ,ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడీ నాయకులు నారం సునీత,పువ్వాల శోభారాణి,బైటి మాధవి,పసులేటి శివ లక్ష్మీ,గద్దల మహేష్,పుష్పవతి,పుల్లారావు,వెంకన్న,దాసుల కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన సార్వత్రిక సమ్మె

ప్రజా గొంతుక న్యూస్ జులై 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్,(జులై 09)సూర్యాపేట:






కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ బడ పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక సంక్షేమాన్ని విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బి.ఆర్.టి.యు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మిర్చి యార్డ్ నుంచి భారి ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వర్గాల శ్రమను దోపిడీ చేస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను 39 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించడం అన్యాయం అన్నారు. అటు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల సంక్షేమానికి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల పక్షమంటూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాడని అన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జీవో 282ను విడుదల చేయడం దుర్మార్గమన్నారు. కార్మికుల పని వేళలను పెంచేందుకు నువ్వెవరు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. వెంటనే పెంచిన పని సమయాన్ని తగ్గించాలని ఆ జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కార్మికులకు సమగ్ర చట్ట చేస్తామని ఆటో డ్రైవర్లకు రు 12000 నెలవారీగా అందజేస్తామని నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మంది ఉన్న హమాలి కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అడుగులకు మడుగులొత్తే వారికి పదవులు ఇస్తూ అభివృద్ధి మరిచారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మోడీకి వినిపించేలా సకల కార్మిక హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు శివరామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ. అన్నపూర్ణ, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి సవరాల. సత్యనారాయణ, బూర బా లసైదులు మాజీ కౌన్సిలర్ తహర్ పాషా నాయకులు నరసింహారావు మహిళా నాయకులు సల్మా,కరుణ, మహేశ్వరి, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, శారద జ్యోతి, సుజాత, లక్ష్మి, లలిత, రమణ, సుధా, సావిత్రి చంద్రకళ, సాలమ్మ అనసూర్య, కమల హమాలీ నాయకులు లింగయ్య, నాను, బాలు, శ్రీను లాల్, రవి, మచ్చు, రాములు, నరసయ్య, మిల్లు డ్రైవర్స్ యూనియన్ సైదులు రవి, మున్సిపల్ యూనియన్ సోమయ్య నవీన్, వేంకటాద్రి, ఆటో యూనియన్ నాయకులు కుర్రి. సైదులు, అహ్మద్, ల తో పాటు సుమారు 1000 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు,ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటో స్టాండ్లు,ఇంటి స్థలాలు మంజూరు చేయాలని శ్రీ గణేష్ ఆటో యూనియన్ సీఐటీయూ అధ్యక్షులు పామర్ బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలో ఆటో కార్మికులుగా అనేకమంది నిరుపేద కుటుంబానికి చెందిన యువకులు ఆటో నడుపుతూ జీవిస్తున్నారన్నారు,ఆర్థిక ఇబ్బందులతో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు కావున ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని కోరుతున్నాము.అదేవిధంగా మండలంలో ఆటో అడ్డాలకు స్థలం కేటాయించాలని ఆటో కార్మికులకు ఇంటి స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న వారు చాలామంది ఉన్నారని వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరడమైనది, ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఆటో యూనియన్ నాయకులు పామర్ బాలాజీ సింగ్ ధనసరి సంపత్ రాచకొండ సంజీవరావు వల్లే పోగు విజయ్. జంజిరాల తులసీరామ్.కంచర్ల సతీష్. బత్తుల గురునాథం కుక్కడపు రాంబాబు. దొంతు ప్రసాద్. కోడి రెక్కల నాగరాజు కోడి రెక్కల వెంకట్రావు. విజయ్. గోలి వినయ్. పరవశంకర్ .పోతురాజు ముత్యం. యాకూబ్.సిద్దు సాయి.ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురైన బాధితులకు
# సరైన వైద్యం అందించాలి

ప్రజా గొంతుక హైదరాబాద్

-సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఐలాపురం రాజశేఖర్ కూకట్పల్లి ప్రాంతంలోని శంషిగూడ కళ్ళు కాంపౌండ్ లో కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురైన బాధితులను పరామర్శించిన సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కల్లు కాంపౌండ్లో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్ముతున్నారని చాలామంది ప్రజలు ప్రమాదాల బారిన పడుతూ మరణిస్తున్నారన్నారు.ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ పూర్తిగా వైఫల్యం చెందినట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. శంషిగూడ కల్తీకల్లు విషయంలో స్పష్టంగా ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ వైఫల్యం కనిపిస్తుందని డిపార్ట్మెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని,బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శనివారం ఆదివారం సోమవారం మూడు రోజులలో వందలాదిమంది షంషీగూడ కళ్ళు కాంపౌండ్ లో కల్లు తాగిన వాళ్ళు ఉన్నారు కూకట్పల్లి ప్రాంతంలోని ప్రైవేట్ హాస్పిటల్లో చాలామంది చికిత్సలు పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యులు చైతన్య రెడ్డి బాధిత కుటుంబం సభ్యులు శివ, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్లో నిర్వహించిన సార్వత్రిక సమ్మె లో 12 రంగాలకు చెందిన కార్మికులు వందలాదిమంది తరలివచ్చి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు వామపక్ష పార్టీలు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ములకపాడు సెంటర్ నుంచి లక్ష్మీనగరం ఎస్బిఐ బ్యాంక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నాయకులు, కొమరం చంటి, ఏఐటీయూసీ నాయకులు తాటిపూడి రమేష్, మాస్ లైన్ ప్రజాపంద నాయకులు ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సార్వత్రిక సమ్మె సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ కార్మిక లేబర్ కోడ్స్, రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయడమే లక్ష్యగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక కర్షకుల హక్కులను కాలరాస్తుందని భవిష్యత్తు కార్మికుల కర్షకులు అందరు ఏకమై కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తు సామాన్యుడిపై భారాలు మోపుతూ కార్పొరేటర్ సంస్థలకు రాయితీలు ఇస్తుందని ఆరోపించారు. సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి బుల్లోజు వేణు, ఎమ్మెల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులు సాయన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు మరియు రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయించడమే తమ లక్ష్యం అని అన్నారు. అన్ని రకాల 27 వర్గాల ప్రజలకు నష్టం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు జరుగుతున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు, సమ్మెను జయప్రదం చేయడం కోసం సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మ%శీ% చంద్రయ్య, ఐద్వా జిల్లా నాయకురాలు కొర్సా చిలకమ్మ, రైతు సంఘం నాయకులు యలమంచి శ్రీనుబాబు,కాక వెంకటేశ్వర్లు, బొల్లి సత్యనారాయణ,సరియం కోటేశ్వరరావు, కార్మిక నాయకులు కృష్ణవేణి వెంకటేశు, రామకృష్ణ, శిరోమణి, కుమారి, ప్రకాష్, మంగయ్య, గురవయ్య, ఇ. రాంబాబు, చిన్నారి, కారం నరసమ్మ, పూనం కనకదుర్గ, పాయం ఎర్రయ్య, ప్రసాద్, కాక కృష్ణ, సోయం వీర్రాజు, గుడ్ల రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని ఆపాలి.

సార్వత్రిక సమ్మె సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్




నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ వనరులను పెద్ద మొత్తంలో గుత్తా పెట్టుబడుదారుల చేతిలోకి. ముఖ్యంగా ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ గ్రూపుల చేతుల్లోకి వెళ్లేందుకు కృషి చేస్తుందని చెల్పూరి రాము, విమర్శించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా నిరసన వ్యక్తం చేసి చెల్పూరి రాము. మాట్లాడాతు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక క్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఈ విధానాల వల్ల భారత దేశ స్వాలంబన ను బలహీన పరుస్తూ ప్రజలకు అత్యవసర సేవలను అందుబాటులో లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉధరవాద నమూనా వలన రికార్డ స్థాయిలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని దేశంలో ఉన్న సంపద కొద్దిమంది శతకోటీశ్వరుల చేతిలో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రయోజనం చేసే చట్టాలను తొలగించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగంలో కార్పొరేట్ విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తూరి మల్లయ్య, గంధసిరి సంపత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జమకం వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రావు ఎల్లయ్య, రేణి కుంట్ల సారయ్య, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %డ% రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన జిల్లా సహాయ కార్యదర్శి సదయ్య, అమాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, కనకయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణమూర్తి, సారయ్య, రాజు, తిరుపతి, వెంకన్న ఇరువురు కార్మికులు పాల్గొన్నారు.



# గుర్రంపోడు మండల కేంద్రంలో

అఖిలపక్ష కార్మికుల సమ్మె. ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండలం కేంద్రంలో బుధవారంసీఐటీయూ, టియుసిఐ, ఏఐకేకేఎస్,సిపిఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో సిఐటియు సిపిఎంతో కలిసి ఊరేగింపు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నరసింహ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.దేశంలో 11 సంవత్సరాల మోదీపాలనలో రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారు కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చారు నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలని పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోవనమాల కామేశ్వర్ సర్వయ్య బైరి సత్తయ్య, పోతే వెంకటేశ్వర్,నడ్డి పెద మరయ్య,నీలకంఠం బక్కలయ్య, బుర్ర బుచ్చయ్య,నల్లపు మార్కండేయ,నాగిళ్ళ యిద్దయ్య, జిల్లా ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.




# తాటి వనాలను తనిఖీ చేసిన పోలీస్, ఎక్సైజ్ అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూరు జులై 9 :

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ హౌస్ బుస్సర్ గ్రామంలో ఆత్మకూరు పోలీసులు, ఎక్సైజ్ పోలీసులతో కలిసి తాటి వనాలలో తనిఖీ చేశారు. ఎక్సైజ్ పోలీసులతో పాటు ఆత్మకూరు పోలీసులు తాటి వనాల్లో గీత కార్మికులు సేకరించిన కల్లును శాంపిల్ గా తీసుకున్నామని ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. కృత్రిమ కల్లు ఏమైనా ఉన్నదా అని పరిశీలించారు.మూడు బాటిళ్లలో శాంపిల్ కల్లును తీసుకొని ల్యాబ్ కు పంపామని ఆయన తెలిపారు .ల్యాబ్ రిపోర్టు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సంతోష్ తెలిపారు. ఈ తనిఖీ లో పరకాల ఎక్సైజ్ ఎస్ఐ తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు, బీఆర్ఎస్ అధ్యక్షులు
# కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పరామర్శ

ప్రజాగొంతుక /హైదరాబాద్ /జూలై /9



మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పరామర్శించారు.కాంతారావు తల్లి లక్ష్మీనర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి కాంతారావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకుని ఆయన్ను పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కు ఫోన్ చేసి కాంతారావుతో మాట్లాడించారు,లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు, సంతాపం వెలిబుచ్చారు.మనోస్థైర్యంతో ఉండాలని కాంతారావును కేసీఆర్ ఓదార్చారు,ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్, రవిచంద్రలు ఆకాంక్షించారు.



# చిన్నారి నిత్యశ్రీ కి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం పట్టు వస్త్రాల బహుకరణ

ప్రజాగొంతుక/ కేసముద్రం /జూలై /9

కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ గార్ల దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిత్యశ్రీ ని ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్,వెంకట్ గౌడ్, హర్యానాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పండుగ లక్కీ లాటరీ ద్వారా లబ్ధిదారులకి పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం సి ఆర్ క్లబ్లో లక్కీ లాటరీ ద్వారా 230 మందికి మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసుల సమక్షంలో మందమారి ఎమ్మార్వో పి సతీష్ కుమార్ మున్సిపాలిటీ కమిషనర్ జి రాజు 13 ఇండ్లను ముందుగా వికలాంగులకు పంపిణీ చేసినారు తరువాత 217 ఇండ్లను లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు కేటాయించినారు 286 ఇండ్లకు గాను మిగిలి ఉన్న 56 ఇండ్లను రెండో సారీ అర్హులను గుర్తించి ఎంపిక చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని ఆర్డిఓ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మందమరి సీఐ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు



# ప్రారంభమైన స్టేట్ లెవెల్ గర్ల్స్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




రామకృష్ణాపూర్ బుధవారం గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిఈటి లు పాల్గొన్నారు.




# "కేసముద్రంలో ఘనంగా ఎబివిపి వ్యవస్థాపక దినోత్సవం"

ప్రజా గొంతుక /కేసముద్రం/ జూలై /9

కేసముద్రం జూలై 09 బుధవారం: కేసముద్రం ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల వద్ద నగర కార్యదర్శి మరియు కేసముద్రం జోనల్ ఇంచార్జ్ నునావత్ గణేష్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (%ూదీవూ%) 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను జరుపుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిలి ముఖేష్ మాట్లాడుతూ భారత దేశంలో దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏదైనా ఉందని భూతద్దం పెట్టి వెతికితే మనకు కనపడే ఏకైక విద్యార్థి సంస్థ అని ,ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ %ూదీవూ% అని,, %ూదీవూ% ప్రపంచంలోనే నంబర్ వన్ విద్యార్థి సంస్థ అని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని భావించి, 1949లో, జూలై 9న %ూదీవూ% రాజ్యాంగబద్ధంగా స్థాపించబడిందని ఆయన అన్నారు. విద్యార్థుల అభివృద్ధి, జాతీయ పునర్నిర్మాణం అనేవి %ూదీవూ% యొక్క మూడు పదాలు – జ్ఞానం, వ్యక్తిత్వం మరియు ఐక్యత – లక్ష్యాలు అని ఆయన అన్నారు. %ూదీవూ% అనేది సూత్రప్రాయమైన సంస్థ అని, ఇది జాతీయవాద సూత్రంపై నడుస్తుందని, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాజీ పడదని దేశవ్యాప్తంగా విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని ఆయన అన్నారు. ఈ జాతీయ ఉద్యమానికి మెరుగైన దిశానిర్దేశం చేయడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో %ూదీవూ%లో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు భూక్యమహేష్ ,చాణిక్య ,అజయ్ వరుణ్ , సాయి దత్త వొకేషనల్ కాలేజ్ మరియు ప్రభుత్వ జూనియర్ విద్యార్థినిలు , విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

ప్రజా గొంతుక
బచ్చన్నపేట మండలం



ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కార్యదర్శి కవిత కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో గోపాల్ నగర్ గ్రామంలో ఒక్కరి కూడా ఇల్లు ఇచ్చిన చరిత్ర లేదని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల కష్టాలను చూసి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాతనే నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసి వారి సొంత ఇంటికాలను నెరవేర్చడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి పేదవారికి నేరుగా అందే విధంగా కృషి చేస్తుందని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వద్దిఎల్లయ్య ,ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షుడు పర్వతం యాదగిరి, సభ్యులు పిట్టల రాములు ,పులగం భూషణం, సోలా బాలరాజు ,గ్రామ ఉపాధ్యక్షుడు నీల జంపయ్య, గోపాల్ నగర్ యూత్ అధ్యక్షుడు నీల నవీన్ ,కొడవ టూర్ డైరెక్టర్ వల్లాల సత్యనారాయణ, గంగారబోయిన మహేందర్, చింతల కరుణాకర్ ,గంగారబోయిన ఐలయ్య, బొమ్మ జనార్ధన్ ,పస్తం పోచయ్య ,మామిడాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు




# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

ప్రజా గొంతుక/జనగాం జిల్లా జనగాం జిల్లా కమిటీ అధ్యక్షుడు నీల నరేష్ బాబు అధ్యక్షతన ర్యాలీకి మద్దతుజనగాం దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ పాల్గొన్నారు ఫెడరేషన్ నాయకులు జనగాం రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. 30కి పైగా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను మనపైన బలవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది అని ధ్వజమెత్తారు .జర్నలిస్టుల హక్కులను కాలరాసేచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ, జానకి రాము, బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, నరేష్ రంజిత్ గోవర్ధన్ , గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజా గొంతుక/మల్యాల ప్రతినిధి నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండల కేంద్రానికి చెందిన జడ గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ ప్రమాదంలో మరణించిన మరొక వ్యక్తి దయ్యాల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన విరబత్తిని కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించడం జరిగింది.ముత్యంపేట గ్రామానికి చెందిన కందరి రమణ రెడ్డి ఇటీవల పాముకాటుకు గురైన విషయం తెలుసుకొని అతనిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మణ్ , కంచర్ల లక్ష్మణ చారి, సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్, ఎండి ఇమామ్, జాఫర్ , వీర బత్తిని ప్రతాప్ , వంశీ, కటకం వినయ్ ,బాబు, దూడం రామాంజనేయులు, బట్టు విజయ్, మల్లేశం, కొక్కుల నాగభూషణం, గంగారెడ్డి, నాగులపేట సంజీవ్, రామగిరి మురళి, నర సింహారెడ్డి రాజిరెడ్డి, జలంధర్, కిసాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వశిష్ఠ ప్లే స్కూల్లో గోరింటాకు పండగ



ప్రజా గొంతుక/మల్యాల ప్రతినిధి మల్యాలలో శ్రీ వశిష్ట స్కూల్ లో గోరింటాకు ప్రత్యేకత గురించి ఉపాధ్యాయులు పిల్లందరికి వివరించి చెప్పడం జరిగింది గోరింటాకు పెట్టు కోవడం వలన కలిగే లాభాలు మరియు ఆకు యొక్క విశిష్టత ఆషాడం లో నే ఎందుకు పెట్టు కుంటారో వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ ముదాం తిరుపతి మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ చేయూత

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 09 (ప్రజాగొంతుక) : మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ చేయూత అందిస్తోందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక సహాయం %-% స్వయం సహాయక సంఘాలకు రుణాల రూపంలో నిధుల మంజూరు, విద్య శిక్షణ %-% వ్యాపారాలు, స్వావలంబన కోసం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్లు, ఉద్యోగ అవకాశాలు %-% ప్రభుత్వ పథకాల ద్వారా ఉద్యోగాలు లేదా స్వంత వ్యాపారాల ప్రోత్సాహం, సమ్మేళనాలు, అవగాహన కార్యక్రమాలు %-% హక్కులు, ఆరోగ్యం, స్వేచ్ఛ వంటి అంశాలపై సెమినార్లు, పథకాలు %-% స్త్రీనిధి, మిషన్ భాగీరథ, మిషన్ కాకతీయ, ఐకేపీ, ఆదర్శ గ్రామాలు లాంటి పథకాల ద్వారా అందిస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు. స్త్రీనిధి సహకార బ్యాంకు ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నదని, స్వావలంబన కోసం శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి. . తెలంగాణ ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న కట్టుబాటుకు మనం ధన్యవాదాలు తెలియజేద్దాం.మహిళలు అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మరింత ముందుకు వెళ్లాలని,అభివృద్ధిలో భాగస్వాములవలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,ప్రభాకర్,సాదిక్,కార్తీక్ గౌడ్, కృష్ణ,లక్ష్మణ్,నరేష్,సర్దార్, రెహమాన్,శివ, హనీఫ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.